01ATP26F_01ATP26F.qxd 26-02-2023 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 27 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

రైల్వే శాఖ అనుమతే తరువాయి..

- చెన్నై నుంచి అనంతకు చేరుకున్న భారీ క్రేన్ - త్వరలోనే ఆర్ఓబి గడ్డర్ల లాంచింగ్

చెన్నై నుంచి వచ్చిన భారీ క్రేన్

అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో జాతీయ రహదారి విస్తరణ పనులు కీలక దశకు చేరుకున్నాయి. నగరంలోని టవర్‌క్లాక్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) పనులు పూర్తి చేయడంలో భాగంగా చెన్నై పోర్టు నుంచి భారీ క్రేన్ (700 టన్నులు కెపాసిటీ) ఆదివారం అనంతపురం చేరుకుంది. ఇప్పటికే బ్రిడ్జికి ఓ వైపు సర్వీస్ రోడ్డు పనులు పూర్తి కాగా మరోవైపు డ్రెయిన్ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. అదేవిధంగా అండర్ పాస్ పనులు కూడా సాగుతున్నాయి. త్వరలోనే స్టీల్, సిమెంట్ గడ్డర్ల లాంచింగ్ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ గడ్డర్ల లాంచింగ్ కోసం భారీ క్రేన్ అనంతపురం చేరుకోవడంతో రైల్వే శాఖ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నారు. అనుమతి వచ్చిన వెంటనే ఈ పనులు పూర్తి చేయనున్నారు. ఈ విషయంపై ఇప్పటికే రైల్వే ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోపాటు అధికారులు చర్చిస్తున్నారు. రెండు రోజుల్లో అనుమతులు వచ్చే అవకాశం ఉంది. గడ్డర్ల లాంచింగ్ కాగా 45 రోజులకు దాదాపు రెండు వైపులా బ్రిడ్జిల నిర్మాణం పూర్తి కానుంది. ఆ తర్వాత ప్రజల సౌకర్యార్థం బ్రిడ్జిని అందుబాటులోకి తేనున్నారు.

స్టీల్, సిమెంట్ గడ్డర్లు

హిందూపురంలో నకిలీ ఓట్ల కలకలం

- డిఇఒ సంతకం ఫోర్జరీ - ముగ్గురు ప్రైవేటు టీచర్లపై కేసు నమోదు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఎంఎల్‌సి పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి హిందూపురంలో నకిలీ ఓట్ల భాగోతం కలకలం రేపింది. అధికారపార్టీకి చెందిన మున్సిపల్ ప్రజాప్రతినిధికి సంబంధించిన బాలయేసు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న షరీఫాబీ, అజారాంబీ, గీత అనే ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఉన్నతాధికారుల పరిశీలనలో ఫోర్జరీ సంతకాలను గురి ్తంచిన జిల్లా విద్యాశాఖాధికారి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఫోర్జరీ సంతకం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పి, హిందూపురం ఇన్‌చార్జ్ తహశీల్దార్, ఎన్నికల అధికారి సౌజన్యలక్ష్మిలకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో హిందూపురం తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఫిర్యాదు మేరకు హిందూపురం రెండవ పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు ప్రైవేటు టీచర్లపై కేసు నమోదు చేశారు. కాగా అధికారపార్టీకి చెందిన నాయకుని పాఠశాలలో నకిలీ ఓట్ల భాగోతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

రాబోయే పదేళ్లలో ఏపిలో కాషాయరాజ్యం

- ఆలయాలపై చేయేస్తే ఖబడ్దార్ - శ్రీపరిపూర్ణానందస్వామి - హిందూపురం కాషాయమయం

రథంపై అభివాదం చేస్తున్న శ్రీపరిపూర్ణానందస్వామి

హిందూపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

హిందువుల పురం హిందూపురం అని రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో కాషాయ రాజ్యపాలన వస్తుందని ప్రముఖ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరి పూర్ణానందస్వామి అన్నారు. శ్రీసత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో శ్రీఛత్రపజి శివాజీ మహరాజ్ శోభాయాత్రకు స్వామీజీ విచ్చేశారు. శివాజీ సేవాట్రస్ట్, బిజెపి నాయకులు చలపతి, రమేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్వామీజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుతల్లి విగ్రహం సమీపంలో జరిగిన బహిరంగసభలో స్వామీజీ ప్రసంగించారు. ఏపిలో యోగిపాలన రానుందన్నారు. హిందూ ఆలయాలంటే కొందరు అధికారులు, ఇతరులకు అంత అలుసా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయాల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ అధికారులను హెచ్చరించారు. హిందూ దేవతల గురించి ఎవరైనా విమర్శ లు చేస్తే బట్టలు ఊడదీసి పరిగెత్తించి కొడతామని వార్నింగ్ ఇచ్చారు. నేను ఆవేశంతో లేదా ఎమోషన్‌తో మాట్లాడడంలేదని ఆలోచించే చెబుతున్నానన్నారు. జాతీయజెండాకు ఇచ్చిన గౌరవం మాదిరిగానే కాషాయం జెండాను అందరూ గౌరవించే రోజు దగ్గరలోనే వుందన్నారు. ఇక్కడ శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేద్దామని భావిస్తే ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ వుందని అధికారులు చెప్పినందున గౌరవించామన్నారు. కోడ్ ముగిసిన తదుపరి విగ్రహం ఏర్పాటుకు అడ్డు రాకూడదన్నారు. ఇక్కడ 25 అడుగుల అతిపెద్ద శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో తాను రథయాత్ర చేయాలనుకుంటే హిందూపురం నుండే ప్రారంభిస్తానని స్పష్టం చేశారు. 2012లో తాను ఇక్కడికి వచ్చినప్పుడు దేశంలో కాషాయ రాజ్యం రాబోతోందని చెప్పానని ఆ ప్రకారమే అది జరిగిందని గుర్తు చేశారు. శివాజీ విగ్రహం ఏర్పాటుకు అధికారులు అడ్డంకులు కల్పించాలనుకుంటే దానిని ఎదుర్కొని ఏర్పాటు చేసి తీరుతామన్నారు. కాగా ఊహించిన దానికంటే వేలాది సంఖ్యలో హిందువులు బైకుర్యాలీ, నడుచుకుంటూ తరలిరావడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. జైశ్రీరాం, ఛత్రపతిమహారాజ్‌కి జై, వందేమాతరం, తదితర నినాదాలతో హిందూపురం మారుమ్రోగింది. ప్రధాన రహదారులు కాషాయ జెండాలతో కిక్కిరిసిపోవడంతో హిందూపురం కాషాయమయమైంది. పక్కన పాకిస్థాన్ ఆ పక్కన ఆఫ్ఘనిస్థాన్ అవన్నీ కలిపితే ఖబరస్థాన్ హిందూస్థాన్ మాత్రమే వెలుగుతోందని స్వామీజీ పేర్కొనడంతో హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి యశ్వంత్ ఆధ్వర్యంలో సిఐలు, ఎస్ఐలు, స్పెషల్‌పార్టీ పోలీసులు వజ్రవాహనాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా కోలాహలంగా శోభాయాత్ర విజయవంతమైంది. ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ అంజలి, బిజెపి సీనియర్ నేత శేఖర్, రెడ్డి జెఎసి సంఘం అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డి, బిజెపి, విహెచ్‌పి, భజరంగ్‌దళ్ కార్యకర్తలే కాకుండా హిందూవులందరూ స్వచ్ఛంధంగా శివాజీ శోభాయాత్రకు హాజరయ్యారు.

వేలాదిగా తరలివచ్చిన జనం

అధికారులు నిర్లక్ష్యం వహించిన వేళ....

-రంగులు పాలిపోయి..చిరిగిన "జాతీయ జెండాలు" -వార్త కథనాలు ప్రచురితమైన పట్టించుకోని వైనం

కొత్తచెరువు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ఏమీ తెలియని పామరులకైతే అయ్యా.. ఇలా చేయాలి... ఇలా ఉండలి.. అన్ని చెప్పవచ్చు. అయితే అన్ని తెలిసిన అధికారులే నిర్లక్ష్యంగా.. బాధ్యరాహిత్యంగా ప్రవర్తిస్తే వారిని ఏమని చెప్పగలం... ఎలా సరిదిద్దగలం. అన్ని తెలిసిన అధికారులు జాతీయ జెండా అంటే ఏమిటి? జాతీయ జెండా ఎగురవేయడంలో పాటించాల్సిన నియమాలేంటి. దీర్ఘకాలం జాతీయ జెండాను ఎగురవేస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలు సామాన్య ప్రజానికానికంటే అధికారులకే బాగా తెలుసు. అయితే నియమాలను ఖచ్చితంగా పాటించి...సమాజంలో ప్రజలందరూ ఆ నియమాలను పాటించేలా ప్రోత్సహించాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా,మాకేం పట్టిందిలే అని వ్యవహరించడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. మండల కేంద్రమైన కొత్తచెరువులోని సాక్షాత్తు ఎంపిడిఓ కార్యాలయంపైన, నాలుగు రోడ్ల కూడలిలో జాతీయ జెండా కళావిహీనంగా తయారై చిరిగిపోయిన దశలో ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ముఖ్యంగా ఈ విషయాన్ని ఫిబ్రవరి 17వ తేది వార్త దినపత్రికలో "అవనతనం మరిచారు...అవహేళన చేశారు..." అన్న శీర్షికన ప్రచురించినప్పటికీ అధికారుల్లో చలనం లేకపోవడం శోచనీయం. రంగులు పాలిపోయి, పూర్తిగా చిరిగిపోయన దశలో ఉన్న జెండాలను అలాగే ఎగురవేస్తుండడం చూస్తే అధికారులు ఎలాంటి నియమాలు పాటిస్తున్నారో అవగతమౌతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకొని జాతీయ జెండాల గౌరవాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



నాలుగురోడ్ల కూడలిలో రంగులు పాలిపోయిన జాతీయ జెండా

ఎంపిడిఓ కార్యాలయంపై చిరిగిపోయి పీలికలుగా మారిన జాతీయ జెండా

ఫిబ్రవరి 17న వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం →

యాజమాన్యాల మధ్య ఉన్న ఐక్యత జర్నలిస్టులలోనూ రావాలి

- ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి.సుబ్బారావు

మాట్లాడుతున్న ఏపియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి.సుబ్బారావు, హాజరైన ఏపియుడబ్ల్యూజె నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో

మారుతున్న సమాజంలో పత్రికలు, టీవీలు యాజమాన్యాలమధ్య ఉన్నత ఐక్యత జర్నలిస్టులలోనూ రావాలని ఐవి సుబ్బారావు సూచించారు. క్షేత్రస్థాయిలో జర్నలిస్టుల సంక్షేమానికి ఏపియుడబ్ల్యూజే నిరంతరం పాటుపడుతోందని తెలిపారు. అనంతపురంలోని జిల్లా పరిషత్ డిపిఆర్సి సమావేశ మందిరంలో ఆదివారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ అధ్యక్షతన జరిగిన అనంతపురం జిల్లా యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వేజ్ బోర్డుకు సంబంధించిన విషయంలో ఓ పత్రికలో ఆందోళన కొనసాగి ప్రింటింగ్ ఆగిపోయిన నేపథ్యంలో మరో ప్రధాన పోటీ పత్రిక ఆ పేపర్‌ను ప్రింట్ చేయడానికి ముందుకు వచ్చిందని ఆయన గుర్తు చేశారు. యాజమాన్యాల మధ్య బయటికి శత్రుత్వం ఉన్నప్పటికీ వారి మధ్య ఐక్యత ఉందని తెలిపారు. జర్నలిస్టులు ఏ పత్రికలో.. ఏ టీవీలో నపి చేసినా వారి మధ్య ఐక్యత ముఖ్యమని చెప్పారు. పాలక ప్రభుత్వాలు జర్నలిస్టుల విషయంలో అనుసరిస్తున్న విధానాలను కలిసికట్టుగా ఎదుర్కోవాలని చెప్పారు. జర్నలిజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విలేకరులు పని చేయాల్సిన అవసరం ఉందనిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఇప్పటికే పలు జిల్లాల్లో నూతన కమిటీలను ఎంపిక చేస్తామని, త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నూతన కమిటీలను ఏర్పాటు చేసి రాష్ట్ర మ హా సభలో నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం చందు జనార్ధన్ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాల పంపిణీ, అక్రిడేషన్ల మంజూరు విషయంలో ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంలో సుప్రీం కోర్టులో కేసులు పరిష్కారమైన నేపథ్యంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకి ప్రభుత్వం నివేశన స్థలాలను మంజూరు చేయాలని కోరారు. హెల్త్ కార్డులు, అక్రిడేషన్‌ల మంజూరు విషయంలో ఉన్నతాధికారులు సానుకూల వైఖరితో ముందుకెళ్లాలని కోరారు. సమావేశంలో అడహక్ కమిటీ నియామకం. జిల్లాలో భవిష్యత్తులో చేపట్టబోయే యూనియన్ కార్యకలాపాల పైన చర్చించారు. త్వరలోనే పూర్తి స్థాయిలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివ ఏమారి, ఐజేయూ సభ్యులు నాగరాజు, ప్రభాకర్‌నాయుడు, శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జయరాం, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మహ్మద్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా పాళ్యం వీరాంజినేయులుస్వామి బ్రహ్మ రథోత్సవం

- రథోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్ నుంచి పూల వర్షం

రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం, రథోత్సవంపైకి హెలీక్యాప్టర్‌పై నుంచి పూలు జల్లుతున్న దృశ్యం

కుందుర్పి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మలయనూరు పంచాయితీలోని వడ్డి పాళ్యం గ్రామంలో వెలసిన గుడిబండ ప్రత్యక్ష వీరాంజినేయ స్వామి రథోత్సవం విశేష భక్త జనుల మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ నెల 25 నుంచి 28 వరకు వీరాంజినేయ రథోత్సవ మహోత్సవాలు నిర్వహించ తలపెట్టారు. ఆదివారం ఇందులో భాగంగా నూతన వీరాంజినేయ స్వామి రథోత్సవానికి వేద పండితులు మంత్రాల నడుమ బ్రహ్మరథోత్సవానికి హోమము, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందుకు మునుపే తొలిసారి రథోత్సవం వివిధ రకాల పూలమాలలతో అరటి తోరణాలతో సోభాయమానంగా అలంకరించారు. అనంతరం రథోత్సవంపై వీరాంజినేయులు స్వామి వారిని ఈరన్న పల్లకిలో కొలువుదీరేలా అదిష్టింపజేశారు. ఈ క్రమంలోనే ఉదయం 10:30 నుంచి 12:30 గంటల సమయంలో దుళోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చసిన రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ విచ్చేశారు. మంగళవాయిద్యాలు, మేళ తాళాలతో భక్తులు స్వామివారి రథోత్సవాన్ని దేవాలయం సన్నిధి నుంచి గ్రామ పుర వీధుల గుండా స్వామివారి నామస్మరణతో రథోత్సవం సాగింది. భక్తులు అరటి పళ్లను, పూలను విసిరి మొక్కులు చెల్లించారు. అనంతరం భక్తులకు అన్నదానం సందర్భంగా తర్థీప్రసాదాలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలోనూతన రథోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హెలీకాప్టర్ నుంచి పూల వర్షాన్ని కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ రథోత్సవానికి మన ప్రాంతం నుంచే కాకుండా పక్క రాష్ట్రం కర్ణాటక నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ శ్రీనివాసులు, ఎస్సై కృష్ణమూర్తిల ఆధ్వర్యంలోగట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

- యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం - ఎన్నికల సన్నాహ సమావేశంలో బి.కె పార్థసారథి

సమావేశంలో మాట్లాడుతున్న బి.కె పార్థసారథి, జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బి.కె. పల్లె

రొద్దం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పెనుకొండ నియోకవర్గం రొద్దం మండలం ఆర్. మరువపల్లి గ్రామంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలుపించుకోవాలన్న లక్ష్యంతో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి సారథ్యంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పల్లెరఘునాథ్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సమావేశానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి ప్రసంగించారు. టిడిపి ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు కృషి చేసారన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన భూమి రెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నరహరి,రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి జివిపి. నాయుడు పార్లమెంట్ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, సీనియర్ నాయకులు రామకృష్ణప్ప లు, నియోకవర్గ కమిటి అధ్యక్షులు చిన్నప్పయ్య, ప్రధాన కార్యదర్శి మురళీ, సర్పంచులు బీదానపల్లి మంజు, నాగరాజు, జనార్ధన్, మంజు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి పవన్, క్లస్టర్ ఇంచార్జీలు నాగేంద్ర, రామకృష్ణ, టిఎన్‌టియూసి నియోకవర్గ అధ్యక్షులు వాల్మీకి చంద్ర పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, మాజీ ఎంపిటిసిలు మాజీ జెడ్పిటిసిలు, మాజీ వార్డు మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు నందమూరి అభిమానులు, టిడిపి పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 26-02-2023 PM 10:51 Page 1

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి బూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని టీడీపీ నేతలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు ఎల్.శ్రీధర్ నాయుడు, ఉపాధ్యక్షుడు ఆంజినేయులు, టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డి.పోతన్న, గ్రామ క మిటీ అధ్యక్షులు శీనా, సీనియర్ నాయకులు జై చంద్రనాయుడు, అక్కులప్ప, చిత్రాంజన్, ఓబుల్‌పతి, గంగిరెడ్డి, మనోహర్, రమణయ్య, బొమ్మయ్య, తదితరులు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇళ్లు నిర్మించుకునే వారికి ఇసుక ఇండెంట్ ఇవ్వండి
- జడ్పిటిసి డిమాండ్

అగళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలో ఇళ్లు నిర్మించుకునే వారికి, మరుగుదొడ్లునిర్మించుకునే పేదలకు ఇసుక కోసం ఇండెంట్లు ఇవ్వాలని, జడ్పిటిసి ఉమేష్, ప్రధాన కార్యదర్శి జయప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, ఎంఎంపాళ్యం గోవిందు తదితరులు డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు సత్వరమే ఇసుక రీచ్‌లను గుర్తించి పేదలకు ఇసుక ఇండెంట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఎడ్ల బండ్ల ద్వారా తోలుకోవడానికి అవకాశం ఇచ్చారు కానీ రైతులకు ఇబ్బంది కరంగా మారింది. కావున ఇళ్ల పనులు చేసుకునే వారికి ఇసుక రీచ్‌లను గుర్తించి ఇండెంట్లు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారు.

యంత్ర కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

అగళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని 11 రైతు భరోసా కేంద్రాల్లో వైఎస్ఆర్ యంత్ర కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏఓ శేఖర్ నాయక్ తెలిపారు. ఆయా భరోసా కేంద్రాల పరిధిలో రైతులు సంఘాలుగా ఏర్పడి బ్యాంకు ద్వారా రుణాలు పొంద వచ్చన్నారు. ట్రాక్టర్‌తోపాటు దాని అనుబంధ యంత్ర పరికరాలను కొనుగోలు చేసి ఆయా భరోసా కేంద్రాల వద్ద ఉంచుతామన్నారు. ఒక్కొ యంత్ర కేంద్రానికి 15లక్షలు అవుతుందని ఇందులో 10 శాతం రైతుల కాంట్రిబ్యూషన్, 50 శాతం సబ్సిడి, మిగతా 50 శాతం బ్యాంకు రుణాలు అందజేస్తామన్నారు. ఈ యంత్రం కొనుగోలు చేసిన తర్వాత ఆ భరోసా కేంద్రాల పరిధిలోని రైతులకు పొలం దున్నుకోవడానికి ఇతరాత్ర పనులకు 50 శాతం సబ్సిడితో అవకాశం ఉంటుందని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వపు విద్యార్థుల సమ్మేళనం

గుడిబండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండల పరిధిలోని మండల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరంలోచదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మండల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు విశ్వనాథ్‌రెడ్డి, మాజీ ప్రధానోపాధ్యాయులు ఎస్‌హెచ్.రాయుడు పాల్గొన్నారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ.. 2004-05 సంవత్సరంలో పదవ తరగతిచదివిన పూర్వ విద్యార్థులు ఒకచోట చేరడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ఈపాఠశాల అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని పూర్వ విద్యార్థులను కోరారు. అలాగే పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను ఒకరికొకరు చర్చించుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు విశ్వనాథ్‌రెడ్డి, మాజీ ప్రధానోపాధ్యాయులు ఎస్‌హెచ్.రాయుడు, పిటి లక్ష్మినారాయణ, కృష్ణనాయక్, సన్నహనుమప్ప, బాలసుబ్రహ్మణ్యం, సిద్దగంగప్ప, గోపినాథ్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే కొడతారా..?
- సీఐ మధుపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- తెలుగు యువత నేతలు

సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు యువత నాయకులు

పెనుకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై అనుచితంగా ప్రవర్తించిన సీఐ మధుపై తక్షణం చర్యలు తీసుకోవాలని తెలుగు యువత డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని తెలుగుదేం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కదిరి పట్టణంలో ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను నేపథ్యంలో చిరు వ్యాపారులు వీధుల్లో ఏర్పాటు తాత్కాలిక దుకాణం ఏర్పాటు చేసుకున్నారన్నారు. వీటిని తొలగించేందుకు పట్టణ సిఐ మధు స్థానిక మహిళా కౌన్సిలర్‌పై దుర్భాషలాడి దాడి చేయడం బాధాకరమన్నారు. సిఐ ఇంటి ముందు నిరసన తెలియజేయడానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలుగుదేశం పార్టీ శ్రేణులపై లాఠీ చార్జ్ చేయడం సిఐకి తగదు అన్నారు. సత్యసాయి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు షేక్ బాబ్జాన్, తెలుగు మహిళలు, కార్యకర్తల పైన దాడి చేయడం సిఐ దుశ్చర్యకు నిదర్శనమన్నారు. ఈ పరిణామాలు చూస్తే సిఐ మధు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఉంటూ వైకాపాకు తత్తులా వ్యవహరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. సిఐపై తక్షణమే చర్యలు తీసుకోవాలి, దాడి గురైన వ్యక్తులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పుల్లప్ప చౌదరి, సత్యసాయి జిల్లా తెలుగు యువత అధికార త్రపినిది జావిద్‌బాషా, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ బాషా, టిఎన్ఎస్ఎఫ్ షబ్బీన్ బాషా, తెలుగు యువత ప్రశాంత్, ఉపేంద్రచౌదరి, సాధిక్, రఫి పాల్గొన్నారు.

గొడవల్లో తలదూర్చకుండా సత్ప్రవర్తనతో మెలగండి
-రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : అసాంఘిక కార్యకలాపాలు, గొడవల్లో తలదూర్చకుండా సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్ఐ టి.పి. వెంకటస్వామి హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎక్కడైనా శాంతిభద్రతలను భంగం కలిగించేలా నడుచుకొంటున్నారని తెలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎక్కడైనా గొడవలు సృష్టించడంగాని, దాడులకు తెగబడటంగాని, ప్రశాతంతకు భంగం కలిగేలా రెచ్చగొట్టినట్లుగాని తెలిస్తే వారిని విడిచిపెట్టేది లేదన్నారు. అందరూ సత్ప్రవర్తనతో ప్రశాంత జీవనం గడపాలని సూచించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోక పోతే ప్రాణం పోయినట్టే
- కెఆర్‌పిపి నాయకుడు గాలి జనార్దన్‌రెడ్డి

సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న గాలి జనార్దన్‌రెడ్డి

సమావేశానికి హాజరైన ప్రజలు

పావగడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోయినా ప్రాణం పోయినట్లే నని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతే రాజకీయాలకు దూరంగా ఉంటానని కెఆర్‌పిపి నాయకుడు, మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి తెలిపారు ఆదివారం పావగడ పట్టణంలో కెఆర్‌పిపి కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం గురుభవన్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణప్పలు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టలేదని వచ్చే ఎన్నికల్లో రాయప్ప (తిమ్మరాయప్ప), రమణప్ప (వెంకటరమణప్ప)లు ఓటమి చెంది ఇంటికే పరిమితమవుతారని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కెఆర్‌పిపి అభ్యర్థి నాగేంద్రకుమార్‌ను గెలిపించి తాలూకా అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి రైతుకు వారి బ్యాంకు అకౌంట్లకు 15వేల రూపాయలు జమ చేస్తామని, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు ఇండ్ల వద్దకే పంట విత్తనాలను, ఎరువులను పంపిణీ చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు సంవత్సరములలోపు పావగడ నియోజకవర్గంలో వలసలను నివారించి పావగడ తాలూకాకు వేరే ప్రాంతాల నుంచి వలస వచ్చే విధంగా తీర్చి దిద్దుతామన్నారు. ఎల్‌కెజి నుంచి పిజి వరకు ఉన్నత చదువులు చదివేందుకు అయ్యే ఖర్చులకు పిల్లల తల్లిదండ్రుల అకౌంట్లకు డబ్బులు జమ చేస్తామన్నారు. నిరుద్యోగ భృతి యోజన ద్వారా ప్రతి ఒక్కరికీ 2028 నాటికి త్రపి పల్లెలోనూ నీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చి తీరుతామని ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే ప్రాణమైన తీసుకుటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌పిపి అభ్యర్థి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, ప్రస్తుత ఎమ్మెల్యే వెంకటరమణప్పలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. తాలూకాలో ప్రభుత్వ పాఠశాలలు అధ్వాన స్థితికి చేరాయని చెట్ల కిందనే పాఠాలు చేసే పరిస్థితి నెలకొందన్నారు. వాటిని చూస్తేనే వీరిద్దరి హయాంలో అభివృద్ధి పనులు ఏమాత్రం జరిగాయో తెలుస్తోందని విమర్శించారు. తాలూకాలో 50 వేల మందికి పైగా యువకులు వలసలు వెళ్ళారన్నారు. భద్రామేల్దండె యోజన ద్వారా నీటి పంపిణీలో పావగడకు అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. అంతేకాక, తాలూకా ప్రజలకు సరైన వైద్య సేవలు కూడా అందలేదన్నారు. ఇంకా అనేక సమస్యలను మాజీ మంత్రి కెఆర్‌పిపి నాయకుడు గాలి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమానికి దాదాపు 6వేల మంది దాకా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌పిపి నాయకులు చెన్నకేశవరెడ్డి, కరియణ్ణ, జయశంకర్‌రెడ్డి, నలగానహళ్లి మంజునాథ్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ప్రారంభమైన నైపుణ్య శిక్షణ కేంద్రం
-విద్యార్థులకు ఎందో ఉపయోగమన్న ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ

శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జూనియర్ సాఫ్ట్‌వేర్ డవలపర్ కోర్సును ప్రవేశపెట్టి 30 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యేక శిక్షణను ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాప్ అలీ తెలిపారు. శనివారం నుండి శిక్షణ ప్రారంభమైన సందర్భంగా ఆయన కో ఆర్డినేటర్ పి.అనీల్, స్కిల్ డెవలప్ మెంట్ కో ఆర్డినేటర్ టి.జయలక్ష్మి, శిక్షకురాలు కె.విజయలక్ష్మితో కలిసి మాట్లాడుతూ ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, సి లాంగ్వేజ్, ఎన్‌క్యూఎల్, ఒరాకిల్, జావ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రిపుల్ యియియి విభాగాధిపతి వై.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్షకు విశేష స్పందన
-హాజరైన 370 మంది 4,7,10 తరగతుల విద్యార్థులు

విద్యార్థులకు సూచనలిస్తున్న నిస్వార్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వామి బాలచంద్ర

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నవోదయ, సైనిక్ స్కూల్, ఎన్ఎంఎంఎస్, ఏపీ ఆర్‌జేసీ, పాలిసెట్, ఆర్డీటీ సెట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడానికిగాను నిస్వార్థ, అభయ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించి ప్రవేశ పరీక్షకు విశేష స్పందన కనిపించింది. పట్టణంలోని శ్రీ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన పరీక్షకు నవోదయ, సైనిక్ స్కూల్ శిక్షణకు 100 మంది విద్యార్థులు, ఎన్ఎంఎంఎస్ శిక్షణకు 150 మంది విద్యార్థులు, ఏపీఆర్‌జేసీ, పాలిసెట్, ఆర్డీటీ సెట్ శిక్షణకు 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిస్వార్థ, అభయ ఫౌండేషన్ల వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్, స్వామి బాలచంద్ర మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన 4వ తరగతి నుండి 40 మందిని, 7వ తరగతి నుండి 40 మందిని ఎంపిక చేసి నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి వచ్చే విద్యా సంవత్సరం వరకు లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. 10వ తరగతి నుండి 60 మంది విద్యార్థులను ఎంపికచేసి సూపర్-60 అనే పేరుతో అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నుండి ఉరవకొండలో ఉచితంగా 30 రోజులు విలువలతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్షలకు ఒత్తిడి లేకుండా, నిర్భయంగా రాయడానికి వారు పలు సూచనలు చేశారు. నిద్ర రాకుండా ఉండాలంటే గట్టిగా చదవాలని, అప్పుడప్పుడూ లేస్తూ నడుస్తూ, ఇష్టంతో చదవాలని, శ్రద్ధగా పాఠాలు వినాలని సూచించారు.

కదిరి సిఐ మధును వెంటనే సస్పెండ్ చేయాలి-ఈరణ్ణ

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ

మడకశిర ఫిబ్రవరి 26 ప్రభాతవార్త; కదిరిలో సిఐ మధు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను చితకబాదడం వల్ల 17 మంది గాయాలపాలయ్యారని వెంటనే సిఐ మధును సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ ఆదివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. సిఐ మధు దుశ్చర్య వల్ల 17 తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గాయపడి ఆసుపత్రిలో చికిత్స తీసుకొంటున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కౌన్సిలర్‌ను నానామాటాలతో దుర్భాషలాడిన సిఐ మధు బేషరతు గా క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. గాయపడిన తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ దాడిలో పాల్గొన్న వైఎస్సార్ పార్టీ నాయకుల మీద కేసులు పెట్టి వెంటనే అరెస్టుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎల్లోటి ఆదినారాయణ, ప్రకాష్,రాజగోపాల్, క్రిష్టప్ప, ఈశ్వరప్ప, రమేష్,మంజునాథ్,నరేష్,ఈశ్వర్‌సాగర్,బాలు పాల్గొన్నారు.

154 కిలోల జొన్నలబస్తా తేలికగా ఎత్తిన యువకుడు

జొన్నలబస్తా ఎత్తుతున్న యువకుడు

విడపనకల్లు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఓ యువకుడు 154 కిలోల జొన్నలబస్తాను తేలికగా ఎత్తి తన బలాన్ని ప్రదర్శిస్తూ అందరిని ఆకట్టుకున్నాడు. మండలంలోని పాల్తూరు గ్రామంలో శ్రీసుంకల పార్వతీదేవి రథోత్సవం సందర్భంగా గ్రామంలో జొన్నలబస్తాలు ఎత్తే పోటీలను నిర్వహించారు. ఇదే గ్రామానికి చెందిన మంగమ్మగారి రాజు అనే యువకుడు 154 కిలోల బరువు వున్న జొన్నలబస్తాను అవలీలగా ఎత్తి విజేతగా నిలిచాడు. అలాగే రెండవ బహుమతి ఉల్లిగన్న, మూడవ బహుమతి నవీన్ సాధించారు. దండిన శివానంద, డిష్ వెంకటేష్‌లు విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్య క్రమంలో ఆర్గనైజర్లు అనిల్, నరసింహ, హరి, తదితరులు పాల్గొన్నారు.

సిఐ మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- తేదేపా మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి హుజూరుల్లా ఖాన్

రాష్ట్రమైనార్టీ అధికార ప్రతినిధి హుజూరుల్లా ఖాన్

పెనుకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కదిరిలో సిఐ మధు దుశ్చర్యల వల్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను చితకబాదడం బాధాకరమన్నారు. ఈ చర్యలకు పాల్పడిన సిఐ బేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి హుజూరుల్లాఖాన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గాయాలపాలైన కదిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ పర్వీన్‌భాను, కుమారుడు రోషన్‌ను మహిళలను దాడి చేయడం సిఐకు సబబు కాదన్నారు. మా పార్టీ నాయకులు, కార్యకర్తలను కొట్టిన సీఐను తక్షణమే సస్పెండ్ చేయాలని, మహిళా కౌన్సిలర్‌ను నానా మాటలతో దుర్భాషలాడి నందుకు భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. గాయపడిన నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ దాడిలో పాల్గొన్న వైఎస్ఆర్‌సిపి నాయకుల మీద హత్య యత్నం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

కదిరి సిఐను వెంటనే సస్పెండ్ చేయాలి
-టిడిపి నాయకులు డిమాండ్

టిడిపి నాయకుల సమావేశ దృశ్యం

అమరాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కదిరి నియోజకవర్గంలో కదిరి పట్టణం నందు టిడిపి నాయ కులు, కార్యకర్తలను చితకబాదడం ద్వారా గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ పర్వీన్‌బాను, కుమారుడు రోషన్‌ను మహిళలను చితబాధడం విషయంపై అమరాపురం మాజీ జెడ్పిటిసి కె. నరసింహమూర్తి ఇంటి ఆవరణం నందు టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, మండల కన్వీనర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్ మాట్లాడుతూ కదిరి నియోకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలీసుల చేతుల్లో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారందరికి ప్రభుత్వం న్యాయం చేయాలని, అదే విధంగా కదిరి సిఐను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళా కౌన్సిలర్లను నానా దుర్భాషలాడిన సిఐ మధు భేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డాడిలో పాల్గొన్న వైసీపీ నాయకులపై అత్యాయత్నం కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం నందు రాష్ట్ర సాధికార కమిటి సభ్యులు మంజునాథ్, హిందూపురం పార్లమెంటు జిల్లా కార్యదర్శి నవీన్, హిందూపురం పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, టిఎన్ఎస్ఎఫ్ తాలుకా కార్యదర్శి హనుమంతరాయ, మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి దాదాపీర్, మాజీ సర్పంచ్ చం ద్రశేఖర్‌గౌడ్, అమరాపురం టిడిపి అధ్యక్షులు నాగరాజు, తాలుకా కార్యదర్శి హనుమంతరాయ యూనిట్ ఇంచార్జ్ రంగేడౌడ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్ల ఐక్యతతోనే హక్కులు సాధించుకోవాలి -డిఎస్‌పి

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి వేణుగోపాల్

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : వడ్డెరలు ఐకమత్యంతో తమ హక్కులు సాధించుకోవాలని డిఎస్‌పి వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలో వడ్డెర్ల జిల్లా ఆత్మీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా డిఎస్‌పి వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర్లకు రిజర్వేషన్ ఉన్నప్పటికీ వెనుకబాటుతనం పోలేదన్నారు. వడ్డెర్ల రాజకీయంగా కొందరు నాయకులు ఎదిగినప్పటికీ వారు వడ్డెర్ల కుల అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. ముఖ్యంగా వడ్డెరలలో విద్యలేనందున అన్ని విధాల వెనుకబడి ఉన్నారని, మన పిల్లలనైనా బాగా చదివించాలన్నారు. భవిష్యత్తులో ఎస్‌టి జాబితాలో చేర్పించేందుకు పోరాటం చేయాల్సి ఉందన్నారు. మరికొంత మంది వక్తలు మాట్లాడుతూ, హిందూపురం పార్లమెంట్ పరిధిలో అధిక సంఖ్యలో వడ్డెరలు ఉన్నారని, పుట్టపర్తి అసెంబ్లీ, హిందూపురం పార్లమెంట్ స్థానాలను వడ్డెర్లకు కేటాయించాలని కోరారు. వడ్డెర్లు అందరూ ఐక్యంగా వారిని గెలిపించుకునే సత్తా ఉందన్నారు. జనబలం ఉండి కూడా అభివృద్ధిలోకి రాలేకపోతున్నామన్నారు. ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చినా అందరూ ఆ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, షరాబంది రాజు, సీతయ్య, మాజీ సర్పంచ్, నారాయణప్ప, తిరుపాల్, పెద్దన్న, కుళ్ళాయప్ప, పల్లపు జయచంద్ర, డాక్టర్ తిరుపతేంద్ర, రేపల ముని తదితరులు పాల్గొన్నారు.

జెసి ప్రభాకర్‌రెడ్డి, పార్థసారథికి వివాహ ఆహ్వాన పత్రిక

వివాహ పత్రికను ఇస్తున్న జడ్పిటిసి

అగళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ తరుపున విజయం సాధించిన జడ్పిటిసి ఉమేష్ తన అన్న కుమార్తె వివాహ పత్రికను మాజీ తాడిపత్రి ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డికి అందజేయడంతోపాటు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథికి, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, సునీత, మాజీ ఎంపిలు సైఫుల్లా వివాహ పత్రికలను అందజేశారు.

చింతచెట్టుకు నిప్పు.. బాధితుడి ఆవేదన

కాలిన చింత చెట్టు దృశ్యం

అగళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అగళి దొడ్డరంగయ్య గౌడ్ పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద చింత చెట్టుకు పక్కనున్న గడ్డి, టెంకాయ గెర్లకు నిప్పు పెట్టడంతో గడ్డి, టెంకాయ గెరలు కాలి బూడిదయ్యాయి. చింత చెట్టు కూడా అగ్నికి ఆహుతైంది. గుర్తు తెలియని వ్యక్తులు ఇలా చింత చెట్టుకు నిప్పు పెట్టడంతో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అమరాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టిడిపి పార్టీ తరుపున పోటీ చేస్తున్న భూమి రెడ్డి రాంగోపాల్‌రెడ్డిని అత్యధిక మోజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ మండల కోఆర్డినేటర్లు ఆగ్రహారం నవీన్, ఆర్‌జ జయకుమార్, తెలుగు యువత ఉపాధ్యక్షులు మద్దనకుంట రఘులు పిలుపు నిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఆవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను విద్యావంతులు, మేధావులు గుర్తించి పోరాట పరిమ అయిన టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వం హాయంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కలి ్పంచిన ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. అలాగే అనేక సంక్షేమ పథకాలు టీడీపీ తీసుకోచ్చిందని వారు గుర్తు చేశారు.

రోడ్డు ప్రమాదంలో రాగులపాడు సర్పంచ్‌కు తీవ్రగాయాలు
-ద్విచక్రవాహనాన్ని టిప్పర్ ఢీ కొనడంతో కుమార్తెకు గాయాలు

07ATP26_07ATP26.qxd 26-02-2023 PM 10:50 Page 1

ఘనంగా శ్రీషిరిడిసాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

-వేడుకల్లో పాల్గొన్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి దంపతులు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, సతీమణి రమాదేవి

యల్లనూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండంలోని తిమ్మంపల్లి గ్రామంలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయం 20వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీషిరిడిసాయిబాబాకు అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం బాబాను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ వేడుకల్లో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆయన సతీమణి రమాదేవి పాల్గొని శ్రీషిరిడిసాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా రాతిదూలం పోటీలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన ఎస్ఐ

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ

యాడికి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి మండలంలోని రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలో వున్న రౌడీషీటర్లు ప్రశాంతంగా వుండాలని, ప్రశాంత జీవితానికి అలవాటు పడేలా కృషి చేయాలన్నారు. ఎలాంటి గొడవలు గాని సమస్యలు గాని సృష్టించకూడదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదని, తమ సూచనలు, సలహాలు, నియమనిబంధనలకు అనుగుణంగా తమ జీవిత సరళిని మలుచుకోవాలన్నారు. అలా కాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వారిని హెచ్చరించారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో ఆదివారం కీర్తిశేషులు గంగవరం రామలక్ష్మమ్మ కుమారులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఆశ్రమ నిర్వాహకు రాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. గంగవరం రామలక్ష్మమ్మ 6వ వర్ధంతిని పురస్కరించు కుని ఈ అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో కుమారులు గంగవరం రాజశేఖర్, గంగవరం ప్రసాద్, రూపేష్ రవిజేత, వెంకట్, నవ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్థంభాన్ని ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

-తప్పిన పెను ప్రమాదం

కొత్తచెరువు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

బస్సు ఢీకొనడంతో ఒక వైపుకు ఒరిగిపోయిన విద్యుత్ స్థంభం

మండల పరిధిలోని కేశాపురం గ్రామంలో విద్యుత్ స్థంభాన్ని ఆర్‌టిసి బస్సు ఢీ కొనగా, పెను ప్రమాదం తప్పిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ధర్మవరం ప్రధాన రహదారిలోని శ్రీసత్యసాయి పొంప్ హౌస్ వద్ద వంగపేరుపై బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండడంతో వాహనాలను కేశాపురం, వెల్దుర్తి మీదుగా ధర్మవరంకు నడుపుతున్నారు. గత మూడు రోజులుగా రద్దీఎక్కువ కావడంతో కేశాపురంకు వెళ్ళే రహదారి చిద్రమైంది. దీంతో ప్రయాణం కాస్త ఇబ్బందికరంగా మారిన నేపథ్యంగా ఆదివారం మధ్యాహ్నం 03:00 గంటల సమయంలో విద్యుత్ స్థంభాన్ని బస్సు ఢీకొనడంతో స్థంభం ఒకవైపు ఒరిగిపోయింది. దీంతో సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు హుటాహుటిన విద్యుత్ సరఫరా నిలిపివేసి సంఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ స్థంభాన్ని పూర్తిగా తొలగించారు. త్వరలోనే వేరోక స్థంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ అధికారులు తెలియజేశారు.

ఏదిఏమైనా పెను ప్రమాదం తప్పడంతో అటు గ్రామస్తులు, ఇటు బస్సు ప్రయాణికులు ఊపరి పీల్చుకున్నారు. అయితే నిత్యం వంగపేరుపై పాతబ్రిడ్జికి మరమ్మత్తులు చేస్తూ కాలయాపనచేస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అటు ప్రయాణికులు, వాహనచోదకులు, ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. శాశ్వత పరిష్కారంగా వంగపేరు బ్రిడ్జిను పూర్తి స్థాయిలో నిర్మించాలని, ఇలాంటి చిన్నచిన్న మరమ్మత్తులతో ఆరు మాసాలకు ఒకసారి మరమ్మత్తులు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో కేశాపురం బ్రిడ్జి తరహాలో శ్రీసత్యసాయి పంప్ హౌస్ వద్ద పెద్ద బ్రిడ్జిని నిర్మించాల్సిన ఆవశ్యకత ఎతైనా ఉందని ప్రయాణికులు, ఆయాగ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆత్మీయసభకు తరలివెళ్లిన వడ్డెర్లు

ఆత్మీయసభకు తరలివెళుతున్న వడ్డెర్లు

అమడగూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పుట్టపర్తిలోని సాయిరాం హాల్‌లో ఆదివారం జరిగిన వడ్డెర్ల ఆత్మీయసభకు అమడగూరు మండలం నుండి పెద్దఎత్తున వడ్డెర్లు తరలివెళ్లారు. ఆత్మీయసభకు తరలివెళ్లిన వారిలో మారుతిపురం వేమనారాయణ, గాజులపల్లి రమణ, శ్రీనివాసులు, కొత్తపల్లి రామప్ప, అంజినప్ప, వెంకటస్వామి, రామాంజి, శివ, గంగులప్ప, పవన్‌కుమార్, టైలర్ జయరాం , పెయింట్ రాము, సంజీవ, తదితర వడ్డెర నాయకులు వున్నారు.

నాటి పాతజ్ఞాపకాలు గుర్తుచేసుకున్న పూర్వవిద్యార్థులు

గురువులతో పూర్వవిద్యార్థులు

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఉపాధ్యాయురాలును సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీప్రకాశం మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన పూర్వవిద్యార్థులు నాటి పాతజ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. హైస్కూల్‌లో చదివిన 1992-93వ సంవత్సరం 10వతరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పట్టణంలోని శ్రీప్రకాశం హైస్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దాదాపు 31 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులందరు కలవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. మనం ఆరోజుల్లో కష్టపడి చదవడం వల్ల ఈ రోజు ఉన్నత స్థాయికి రావడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు గురువులపట్ల విధేయతతో నడుచుకుంటూ మంచి చదువును అభ్యసించడం వల్ల ప్రస్తుతం ఉన్నత స్థాయిలో వున్నారన్నారు. అనంతరం హాజరైన అప్పటి, ప్రస్తుత గురువులు రంగయ్య, నరసయ్య, నరసింహులు, సుభాషినిలను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం హాజరైన వారికి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరసింహారెడ్డి, ప్రకాశం, డోంగ్రి సాహెబ్, భవాని, రాజేశ్వరి, రమాదేవి, జాకీర్ జిఎం, సాయి, రంగనాథరెడ్డి, రాము, జైక్రిష్ణ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రగతిరథ యాత్రకు ఎమ్మెల్యేచే శ్రీకారం

బీజేపీ ప్రగతిరథం యాత్ర ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు మురహరగౌడలు

బళ్లారి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రగతిరథ యాత్రకు ఆదివారం నాడు నగరం లోని జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభిం చారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వపు, బి.ఎస్.యడియూరప్ప, బసవరాజబొమ్మైల నేతృత్వంలోని బీజేపీ రాష్ట్ర ప్రభుత్వపు అభివృద్ధి యోజనల ప్రగతి, సాధనల గురించి ప్రజలకు తెలియజెప్పేందుకు జిల్లావ్యాప్తంగా బీజేపీ ప్రగతిరథం యాత్ర కొనసాగుతుందని ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రానున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో గతంలో ఎన్నడూలేనంతగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే సమగ్రాభివృద్ధి యోజనలు కార్యరూపంలోకి వచ్చాయని, మరొకసారి బీజేపీకి జిల్లా ప్రజలు ఓటువేసి గెలిపిస్తే జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలంతా ప్రగతిరథంతో పాటు ప్రజల్లో ప్రభుత్వ సాధనల గురించి అవగాహన కల్పించి జాగృతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.మురహరగౌడ, నాయకులు కె.ఎ.రామలింగప్ప, ఎస్.గురు లింగన్నగౌడ, డా.బి.కె.ఎస్.సుందర్, శివశంకర్‌రెడ్డి, డా.అరుణకామినేని, జిల్లా బీజేపీ మీడియా ఇన్‌చార్జి రాజీవ్‌తొగరి తదితరులు పాల్గొన్నారు.

బళ్లారిలో పోటీ చేసేందుకు యడియూరప్పకు ఆహ్వానం

- ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

బళ్లారి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్.యడియూరప్ప ఎన్నికల రాజకీయాలకు స్వస్తి చెబుతున్నట్లు ప్రకటించినా, ఆయన క్రియాశీల రాజకీయాల్లో ఉండడం అత్యావశ్యకమని, బళ్లారి సిటీ క్షేత్రం నుంచి పోటీ చేయాలని ఆహ్వానం పలుకుతామని స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. బళ్లారిలో ఆదివారంనాడు మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన కర్ణాటక రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది యడియూరప్ప అని, అటువంటి మహావ్యక్తి బీజేపీలో పెద్ద దిక్కుగా ఉన్నారని, యడియూరప్పకు బళ్లారి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు తాను కోరుతున్నట్లు, ఆయన పోటీ చేస్తే ఒక లక్ష ఓట్ల ఆధిక్యతతో గెలుపు సాధిస్తామన్న విశ్వాసం వ్యక్తం చేశారు. బళ్లారి నుంచి పోటీ చేయాల్సిందిగా, ఇటీవల సండూరు విజయసంకల్ప యాత్ర బహిరంగసభలో తాను యడియూరప్పకు విజ్ఞప్తి చేసినట్లు, ఆయన సలహాలు, మార్గదర్శకం బీజేపీకి అగత్యమన్నారు. సండూరులో అమిత్‌షా నేతృత్వంలో జరిగిన బీజేపీ జిల్లా కోర్‌కమిటీ సభలో గాలి జనార్దన్‌రెడ్డి కేఆర్‌పీ పార్టీ గురించిన ప్రస్తావన చర్చ జరిగిందని, అంతకుమించి ఆ పార్టీ గురించి ఎటువంటి చర్చ జరగలేదని, మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. కోర్‌కమిటీలో జరిగిన అంశాల గురించి బహిరంగ పరచలేమని పేర్కొన్నారు.

సిఐపై దాడి ఏ మాత్రం సముచితం కాదు

- ఎమ్మెల్యే సిద్దారెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నిన్నటి దినం(శనివారం) పట్టణ సిఐ తమ్మిశెట్టి మధుపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేసిన దాడి ఏ మాత్రం సముచితం కాదని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో తనవంతు బాధ్యత నిర్వహించిన సిఐపై దాడి చేయడం తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రముఖ ప్రసిద్ధి గాంచిన లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు అంతరాయం ఏర్పడకుండా తిరుమాడ వీధుల్లో ఆక్రమణల తొలగింపుకు కృషి చేస్తున్న సిఐ మధును పార్టీలకు అతీతంగా అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలా కాకుండా కేవలం తమ ఉనికిని కాపాడు కోవడానికి మహిళలను అడ్డం పెట్టుకుని ఇలా ఘర్షణ వాతావరణానికి తెర లేపడం ఏ మాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే తెలిపారు. లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ శ్రీహరి సేవలో తరించేలా అందరికీ వసతి సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త పరికి సాదిక్, పిఎ వెంకట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపడుతాం

- సత్యసాయి జిల్లా ఎస్పీ

సత్యసాయి జిల్లా ఎస్పీకి వినతిపత్రం సమర్పిస్తున్న పాత్రికేయులు

కదిరి టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

నిన్నటిదినం (శనివారం) కదిరి పట్టణ సీఐ మధు, టిడిపి, వైకాపా నాయకుల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకోవడం దురదృష్ట కరమైన సంఘటన అని సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ విచారణ వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం ఖాద్రి లక్ష్మినరసింహస్వామి తిరుమాడ వీధుల్లో వివాదానికి కేంద్ర బిందువుగా మారిన వ్యాపార సముదాయలను, వ్యాపారస్తులను ఆయన విచారించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్న సమయంలో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరమన్నారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేలా కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం పాత్రికేయులు వర్కింగ్ జర్నలిస్టులు అమృత రాజ్, లక్ష్మీనారాయణ, రామ్మోహన్, సోమశేఖర్‌నాయుడు, యల్లమరాజు, బాబ్‌జాన్‌లు కలిసి అక్కడ వైసిపి, టీడీపీ నాయకుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, వివాదాస్పద, వాగ్వివాదలను కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియా మిత్రులను సిఐ అడ్డగించడం ఎస్పీకి వివరించారు. సిఐపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి మూకుమ్మడిగా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విలేకరులు ఖాజాసాధిక్‌వలితోపాటు పలువురు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సామకోటి

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శిస్తున్న సామకోటి ఆదినారాయణ

నల్లమాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త,

మండలంలోని కుటాలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇరుపాక్షిరెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న టీడీపీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆదివారం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అది కుటుంబ సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు దుద్దుకుంట గెన్‌రెడ్డి, బుట్టినాగభూషణంనాయడు, బాలిరెడ్డి, సాయిప్రసాద్, కర్ణాకర్, వెంకటరాముడు తదితరులు ఉన్నారు.

ముగిసిన ఉచిత వైద్యశిబిరం

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి కళ్యాణమండపంలో దుద్దుకుంట ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఆదివారం నిర్వహించిన ఉచితవైద్యశిబిరం ముగిసింది. దాదాపు 1300 మందికిపై తరలివచ్చి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. హాజరైన వారికి వైద్యాధికారి డాక్టర్ సురేష్ వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, అవసరమైన వారికి కంటి అద్దాలు, కంటి డ్రాప్స్ పంపిణీ చేశారు. వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణరెడ్డిల ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గం వ్యాప్తంగా వైద్యశిబిరాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. కంటి శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా చేపిస్తామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవితా శంకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, మాజీ కన్వీనర్ శేషురెడ్డి, సర్పంచులు షబ్బీర్, శంకర, సురేందర్‌రెడ్డి, రంగారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, జెసిబి నరసింహారెడ్డి, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, నాగరాజు, శ్రీరాములు, నారాయణ, సురేందర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు హరినాథ్‌రెడ్డి, దొడ్డప్ప, జయప్ప, ఇంతియాజ్, గణేష్, సోము, గోపి, శ్రీకాంత్, ప్రతాప్, కాలేస్‌రెడ్డి, బాష, సిబ్బంది పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ పోయిందని ఎస్పీకి ఫిర్యాదు

కదిరి టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న విలేకరి

నిన్నటి (శనివారం) జరిగిన టీడీపీ నాయకులు, వైకాపా నాయకులు కార్యకర్తలతోపాటు సిఐ తమ్మిశెట్టి మధుకు జరిగిన ఉద్రిక్తత వాతావరణం జరుగుతున్న సమయంలో కవరేజ్ చేయడానికి వెళ్లిన తన సెల్‌ఫోన్ పోగొట్టుకు పోయిందని ఎన్‌టివి ఎలక్ట్రానిక్‌మీడియా ప్రతినిధి షబ్బీర్ ఆదివారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తాము కేవలం అక్కడ జరుగుతున్న సంఘటనలను చిత్రీకరించడానికి వెళితే.. అక్కడి పోలీసులు అడ్డుకుని సెల్‌ఫోన్‌ను లాక్కుని పారేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న పిసిసిడెలిగెట్ సభ్యులు కోరి నాగరాజు

మాజీ మంత్రి రఘువీరారెడ్డిని కలిసిన దృశ్యం

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని దర్గాహోన్నూరు గ్రామానికి చెందిన పిసిసి డెలిగెట్ సభ్యులు కరి నాగరాజు ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రం లోని రాయాపూర్ లో జరిగే అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్నట్లు వారు చరవాణి ద్వారా తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 24, 25, 26 మూడు రోజులు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు, ఈ సమావేశంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొంటున్నారని పార్టీ విది విధానాలకు ప్లీనరీలో సవరణ చేసిపార్టీని 2024లో ఢిల్లీ పీటం ఎక్కించడం ఖాయమని వారు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలిసినట్లు వారు తెలియజేశారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ

-ఒకరు మృతి - ఇరువురికి గాయాలు

ప్రమాదంలో మృతి చెందిన బసవరాజు

లేపాక్షి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండల కేంద్రం లేపాక్షి ఏపి గురుకుల పాఠశాల సమీపంలో జాతీయ రహదారిపై రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇరువురు గాయాలపాలైన సంఘటన చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ చెన్నకేశవులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఆదివారం ఉదయం బిసలమానేపల్లి గ్రామానికి చెందిన బసవరాజు (48)తో పాటు మరో వ్యక్తి ద్విచ క్రవాహనంలో లేపాక్షి నుండి బిసలమానేపల్లికి వెళుతున్నారు. అయితే బసవరాజు ద్విచక్రవాహనంకు వున్న సైడ్‌స్టాండ్ తీసుకోకుండా ప్రయాణిస్తూ ఎడమవైపు వెళుతుండగా స్టాండ్ నేలకు తగలడంతో అదుపుతప్పి ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న చిలమత్తూరు మండలం పెదిరెడ్డిపల్లికి చెందిన మాజీ సర్పంచు వెంకటరామప్పతో పాటు చాగలేరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచు అశ్వత్థప్ప హిందూపురం నుండి చిలమత్తూరు వైపు వస్తున్న ద్విచక్రవాహనాలను ఢీ కొన్నారు. అయితే అక్కడున్న స్థానికులు గమనించి 108కు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు అక్కడికి చేరుకుని వీరందరిని చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బసవరాజు పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగుళూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గాయాలపాలైన వారు చికిత్స పొందుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. అయితే నేషనల్ హైవే 1033 అంబులెన్స్‌కు చాలా మంది ఫోన్ చేసినా స్పందించలేకపోయారని స్థానికులు తెలిపారు.

అగ్నికి ఆహుతైన పశుగ్రాసం

- ఆందోళనలో దళిత రైతులు

మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన హరిజన నారాయణి అనే రైతు సాగు చేసిన పండించిన పశుగ్రాసం వరి ఆదివారం ప్రమాద వశాత్తు అగ్నికి ఆహుతై కాలి బూడిందైందని గ్రామస్తులు తెలిపారు. సుమారు దాని విలువ 40వేలు ఉంటుందని ప్రభుత్వం రైతును ఆదుకోవాలని వారు కోరారు. గ్రామస్తులు రైతులు, అగ్నిమాపక సిబ్బంది సహకారంతో ఇరుగు పొరుగు గడ్డివామిలను ప్రమాదం నుంచి కాపాడినట్లు గ్రామసర్పంచు ముక్కన్న తెలిపారు.

జొన్న రాగుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసులు

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలోగల వ్యవసాయ సహకార సంఘంలో ఆదివారం జొన్నలు, రాగులు కొనుగోలు కేంద్రాన్ని అనంతపురం డిఎం నీలమయ్య ప్రారంభించారు. వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మండలంలోని రైతులు పండించిన జొన్నలు, రాగులు, ఇతర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకోరాదని, అందుబాటులో ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. రైతులు పండించిన పంటలను ఆర్‌బికెలలో ఇకైవైసి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అహ్మద్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి తహశీల్దారు శ్రీనివాసులు అధ క్షతన నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎస్‌డిఎల్‌సిఓ చంద్రమోహన్, నాగభూషణ, డిటి భోగన్నగౌడ్, సొసైటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సొసైటీ సిఇఓ హనుమంతు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

04ATP26_04ATP26.qxd 26-02-2023 PM 10:47 Page 1

గృహ రథసారథులపై పచ్చపార్టీ గొంతు చించుకోవడం ఏంటి

పెన్షన్ల పంపిణీ గృహసారథిలపై ఎందుకు టిడిపి వాళ్లకు ఈర్ష్య - ప్రభుత్వ విఫ్ కాపు మండి పాటు

రాయదుర్గం , ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పెన్షన్ల పంపిణీ లో గృహ సారథులు పాల్గొన్నడం ఏంటని పచ్చ చొక్కాలు వేసుకున్న కుక్కలు మాట్లాడటం సరైన దోరణి కాదని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి మండి పడ్డారు. ఈసం దర్భంగా ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడారు. టిడిపి హాయంలో ప్రభుత్వ పథకాల అందించడంలో జన్మభూమి కమిటిల పెత్తం ఎందుకు అనే ఆలోచన రాలేదా పెద్ద మనుస్సులకు అని ఎద్దేవ చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ ఉద్యోగులను పక్కన పెట్టి నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యతిరేఖంగా చట్టాలకు వ్యతిరేకంగా అన్ని ప్రభుత్వ పథకాలను మంజూరు చేసే అధికారం రాజ్యాంగేతర శక్తులుగా ఉన్న టిడిపి పార్టీ కార్యకర్తలకు అంటే జన్మభూమి కమిటీలకు అప్పజెప్పడం న్యాయం అనిపించిందా, జన్మభూమి కమిటీలు ఆ రోజు ప్రతి ప్రభుత్వ పథకాలనికి రేటు నిర్ణయించి లంచాలు వసూలు చేసి ప్రజల రక్తాన్ని జలగల్లాగా పీల్చినప్పుడు మీ బుద్ధి ఎక్కడికి పోయిందని సిగ్గు లజ్జ లేని మీ బతుకులకు ఎప్పుడు బుద్ధి వస్తుం దో తెలియదు. ఇలాంటి కుతంత్రాలతోనే మీ పార్టీ కేవలం 23 సీట్లకే పరిమితమైంది. రాబోయే రోజుల్లో ఒక్క సీటు కూడా గెలువలేరని పచ్చ పార్టీ కనుమరుగై మట్టిలో కలిసి పో యే రోజులు త్వరలోనే వస్తాయని జ్యోష్యం చెప్పారు. ఇతరులకు బుద్ధి చెప్పే ముందు మీ వంకర బుద్ధిని సరి చేసుకోండి లేకపోతే ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్ కాపు

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి గోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- విస్తృతస్థాయి ప్రచారంలో మాజీ మంత్రి కాలవ, టిడిపి శ్రేణులు

రాయదుర్గం , ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి ని అత్యధిక మెజార్టీలో గెలిపించాలని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఆయన రాయదుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి విస్తృత ంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ జగన్ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసే అవ కాశం మొదటిగా పట్టభద్రులకే వచ్చిందన్నారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించి, రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిన వైసీపీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిం చాలన్నారు. సీపీఎస్ రద్దుపై పోరాడుతున్న ఉపాధ్యాయులపై జగన్ కక్ష పూరితంగా వ్యవహరిస్తునానడన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, మ హిళలతో పాటు పట్టభద్రులు, ఉన్నత విద్యావంతులు, ఉపాధ్యాయులు జగ న్ పాలనపై తీవ్రంగా అసంతృప్తిగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి జే ట్యాక్స్ కు భయపడే రా ష్ట్రంలో పరిశ్రమలు పెట్టడానికి పెట్టుబడి దారులు ముందుకు రావడం లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నారాచంద్రబాబు నాయుడు విదేశీ పారిశ్రామిక వేత్తలను ఒప్పించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చదు వుకున్న మేథావులు, పట్టభద్రులు ఉపాధ్యాయులు ప్రజా వ్యతిరేఖ వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కాలవ శ్రీనివాసులు కోరారు. తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని ప్రథమ ప్రధాన్యత ఓటుతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసు పులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, హను మంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇనాయత్ , కౌన్సిలర్ కురుబ ప్రశాంతి జిల్లా అధికా రప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, జిల్లా వాణిజ్య కమిటీ అధ్యక్షులు గాజుల వెంకటేసులు, బండి భారతి, జిల్లా బిసి సెల్ సురేంద్ర, నియో కవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పూ జారి తిప్పయ్య, కెడిమి తిప్పేస్వామి, పై తోట అంజి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి కాలవ

రక్షణ కల్పించాల్సిన పోలీసులే.. దాడి చేయడం చరిత్రలో మరుపురాని ఘట్టం

- మాజీ మంత్రులు పల్లె, పరిటాల మాజీ ఎంపి నిమ్మల, బికె - ఈ దమనకాండకు సిఐ బాధ్యత వహించాలి - గాయపడిన టీడీపీ కార్యకర్తలను ప్రాణాలు ఫణంగా పెట్టి కాపాడుకుంటాం

కదిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ప్రజలకు, పలు పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారులే ఇలా దాడికి పూనుకో వడం చరిత్రలో మరపు రాని ఘట్టంగా మిగిలిపోతుందని మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీత, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థ సారధిలు ధ్వజమెత్తారు. ఇందులో భాగంగా ఆదివారం కదిరి పట్టణంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు మహిళా నాయకురాల్లు పర్వీన్‌భాను, ప్రేమలత, డైమండ్ ఇర్ఫాన్, బాబ్‌జాన్ తదితర గాయపడిన కార్యకర్తలను వారు పరామర్శించి తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. కదిరి పట్టణంలో సిఐగా పని చేస్తున్న మధు, వైసిపి కండువా కప్పుకుని వైసీపీ నాయ కుడుగా పని చేస్తూ హల్‌ఛల్ చేస్తున్నారన్నారు. కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్‌నుటార్గెట్ చేసి ఆయనపై పదేపదే ఘర్షణ వాతావరణానికి తెరలేపడం ఆయనకు పరిపాటిగా మారిందన్నారు. ప్రముఖ ప్రసిద్ధి గాంచిన లక్ష్మినరసింహస్వామి తిరుమాడ వీదుల్లో చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి మద్ద తుగా కౌన్సిలర్ సేతు సుధారాణి మాట్లాడితే.. సిఐ విచక్షణ కోల్పోయి జుగుప్సా కరమైన పదజాలం వాడటం నీతిమాలిన చర్యగా అభివర్ణించారు. ఇదేమి మీ దౌర్జన్యంని ప్రశ్నించడానికి వెళ్లిన టిడిపి మహిళా నాయకురాళ్లపై దాడి చేసి వారిని ఆసుపత్రి పాలు చేసిన ఘనత సిఐకి దక్కిందన్నారు. బరిలో వస్తాడు మాదిరి తొడలు గొట్టి మీసాలు మెలివేసి సవాల్ విసరడానికి సిఐ మధు వస్తాడా అని మాజీ మంత్రి ధ్వజమెత్తారు. ప్రపంచాన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్న ముసోలిన్, హిట్లర్ వంటి మహా మహా చక్రవర్తులే కాల గర్భంలో కలిసి పోయారన్న సంగతి ముఖ్యమంత్రి గుర్తుపె ట్టుకోవాలన్నారు. ఇంతటి ఉద్రిక్త వాతావర ణానికి పరసర్పరం దాడి చేసుకున్న సం ఘటనకు కారణ భూతులైన సిఐపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బేషరతుగా కౌన్సిలర్ సేతు సుధారానిఖి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సిఐపైన చర్యలు తీసుకోక పోతే ఉమ్మడి జిల్లాల టిడిపి అధినాయకులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడుతామని మాజీ మంత్రి పల్లె హెచ్చరించారు. ఈయన వెంట మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రులు పల్లె, పరిటాల సునీత, మాజీ ఎంపి నిమ్మల, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బికె పార్థసారథి

గాయపడిన వారిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె

తేడావస్తే నరసింహస్వామి చీల్చేస్తాడు - ఆలయాల్లో శ్రీపరిపూర్ణనందస్వామి పూజలు

హిందూపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పట్టణంలోని గాంధీసర్కిల్ సమీపంలో వున్న స్థలంలో త్వర లో నిర్మించనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రదేశంలో శ్రీపరిపూర్ణానందస్వామి ఆదివారం పూజలు నిర్వహి ంచారు. ఆందమైన ఆలయ నిర్మాణం ఇక్కడ జరగనుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు స్వామీ జీకి ఘనస్వాగతం పలికారు. నిర్మాణ ప్రాంతంలో కొన్ని అవాంతరాలు వున్న విషయం తెలుసుకున్న స్వామీజీ స్పందించారు. ఆలయ నిర్మాణంలో ఎవరైనా తేడాచేయాలని చూస్తే నరసింహస్వామి ఏమిచేస్తాడు అని ప్రశ్నిస్తూ చీల్చేస్తాడంటూ అక్కడున్న జనంతో పాటు పేరొ్కన్నారు. అంతకుమునుపు త్యాగరాజనగర్‌లో కొత్తగా నిర్మించిన శివాల యంలో స్వామీజీ స్వయంగా పూజలు నిర్వహించారు. ఆలయం ఎదురుగా వున్న ప్రాంగణంలో గణేషుని విగ్రహానికి పూజలు చేసి ఇక్కడ కొందరు అధికారులు అడ్డు తగుతులున్నారని తెలుసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినాయకుని విగ్రహం తాను తెస్తానని ఆలయాన్ని నిర్మిండం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా శోభా యాత్ర ప్రారంభానికి ముందుకు శ్రీసూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో విశేషపూజల్లో పాల్గొన్నారు. పట్టణంలో శిథిలావస్థకు చేరుకుని కొన్నేళ్లుగా మూతపడిన రామాలయం నిర్మాణానికి అందరూ కలిసి సాగుతారని త్వరలోనే అది నెరవేరుతుందన్నారు.

పరమేశ్వరని పూజల్లో స్వామీజీ

నరసింహ స్వామి ఆలయ నిర్మాణ స్థలంలో పూజలు దృశ్యం

నెమలి వాహనంపై విహరించిన శ్రీ చంద్రమౌళీశ్వరుడు

- ఉత్సవంలో పాల్గొన్న పీఠాధిపతి శ్రీ చెన్నబసవరాజేంద్రస్వామి

- నేడు వైభవంగా జరుగనున్న పీఠాధిపతుల అడ్డపల్లకీ ఉత్సవం

శ్రీ చంద్రమౌళీశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతి, ఉత్తరాధికారి, సహాయ కమీషనర్

నెమలివాహనంపై కొలువైన శ్రీ చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

నెమలి వాహనోత్సవంలో పాల్గొన్న ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్రస్వామి, శ్రీ కళ్యాణిస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ తదితరులు

ఉరవకొండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ గవిమఠ సంస్థానంలో వెలసిన శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి నెమలి వాహనంపై విహరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ శుద్ధ సప్తమి ఆదివారం రాత్రి శ్రీ నెమలి వాహనోత్సవం కన్నుల పండువగా జరిగింది. గవి మఠం పీఠాధిపతులు జగద్గురు శ్రీ చెన్నబసవ రాజేంద్ర మహాస్వామి ఆధ్వ ర్యంలో సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ పర్యవేక్షణలో జరిగిన ఉత్సవంలో ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్రస్వామి, ఆదోని చౌకీమఠం శ్రీ కళ్యాణిస్వామి వెంటరాగా శ్రీచంద్రమౌళీశ్వరస్వామి ఉత్సవ మూర్తిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి తీసుకువచ్చి శ్రీ నెమలి వాహన రథంపై కొలువుదీర్చిన అనంతరం పూజలు నిర్వహించి బాణాసంచా పేల్చుతూ ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజలక్ష్మి ముందు నడుస్తుండగా ఉత్సవం ఎదురుబసవన్న గుడి వరకు కొనసాగగా అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మఠానికి చేర్చడంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో మఠం ఏజెంటు పి.రాజన్నగౌడ్, అర్చకుడు విరుపాక్షి, వీరశైవ సమాజం బాధ్యులు బి.పి.వీరప్ప, అమ్మతొలిదైవం సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపకులు పాటిల్ రాజశేఖర్, మఠం సిబ్బంది పాల్గొనగా ఉరవకొండ నుండే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. కాగా సోమవారం (నేడు) పీఠాధిపతుల అడ్డపల్లకీ ఉత్సవం ఉదయం అంగరంగ వైభవంగా జరుగనుంది.

అనంతపురం రేంజ్ డిఐజి కాన్ఫరెన్స్

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

అనంతపురం శ్రీ సత్యసాయి, తిరుపతి, చిత్తూరు జిల్లాలోని సిఐ, ఆపైస్తాయి పోలీసు అధికారులతో అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ ఆదివారం సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీసుల తీరు మంచిగా ఉండాలి, పోలీసులు ఉన్నారంటే లా అండ్ ఆర్డర్ పక్కాగా ఉండాలి, ప్రజలకు భరోసా కలగాలి. రోడ్లపై బూతులు మాట్లాడటం, తిట్టడం, సరైంది కాదన్నారు. వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని కోల్పోయే ప్రవర్తించ రాదన్నారు. ప్రజల్లో చెడుగా ప్రవర్తించడం, అనవసరంగా లాఠీ చార్జీ చేయడం చేస్తే సహించమన్నారు. చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపు రం, శ్రీ సత్యసాయి, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎస్పీలు డాక్టర్ పక్కీ రప్ప కాగినెల్లి, రాహుల్‌దేవ్ సింగ్, పరమేశ్వరరెడ్డి, రిషాంత్‌రెడ్డి, ఇతర పోలీసు అధికారులు ఆయా పోలీసు కార్యాలయాల నుంచి పాల్గొన్నారు.

దేవుడి పేరిట దళితులపై దౌర్జన్యం

- ఇదేమిటని ప్రశ్నిస్తే మీరు ఇక్కడ కాదు ఉండాల్సింది ఊరిబయటంటూ అవహేళన

- దిక్కుతోచని స్థితిలో దళితులు

పామిడి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

భారతదేశాన్ని స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 76 ఏళ్ళు కావస్తున్నప్పటికీ నేటికీ దళితులపై దాడలు దౌర్జన్యాలు అత్యాచారాలు అధికమయ్యాయి. డాక్టర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని అనుసరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల అభ్యున్నతికి అనేక చట్టాను తీసుకొస్తున్నప్పటికీ అవేవీ వారికి రక్షణ కల్పించకపోగా చట్టం ఉన్నోడికి దాసోహం అనే సామెతను నిజం చేస్తూ చట్టాలను అమలు చేయాల్సిన అధికారయంత్రాంగం రాజకీయ పెత్తాం దారి వ్యవస్థకు వత్తాసు పలుకుతుందనేది పలువురి వాదన. దేశవ్యాప్తంగా దళి తులపై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు అధికమతున్న నేపద్యంలో పామిడి మండలం రామగిరి గ్రామంలో దేవాలయ నిర్మాణం పేరిట దళితులపై దౌర్జన్యానికి దిగుతున్న సంఘ టన ఆదివారం చోటుచేసు కుంది. గ్రామంలో మారెమ్మ దేవాలయం ప్రక్కనే దళితు లకు సంబందించిన దాదాపు ఐదిళ్ళు ఉన్నాయి. ఆలయానికి సంబందించిన పెద్దలు (బోయ, వడ్డే కులస్థులు) ఆలయ ప్రాంగనం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి స్నానాల గదుల నిర్మాణానికి స్థలాన్ని వదులుకుని ఐదిళ్ళకు సంబందించి దళితులు రాకపోకలు సాగించటానికి ఉన్నటువంటి సిసి రోడ్డు మీద ఆలయ సత్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు దీంతో సిసి రోడ్డు మీద ఆలయ సత్రాన్ని ఎలా నిర్మాస్తారని మేము రాకపోకలు ఎలా సాగించాలని దళితులు ప్రశ్నిస్తే మీరు ఉండాల్సింది ఇక్కడ కాదు ఊరి బయట అని అవహేళన చేస్తూ మేము సత్రాన్ని నిర్మిస్తాం ఎవరికైనా చెప్పుకోండి అంటూ దౌర్జన్యానికి దిగుతున్నారని దళితులు వాపోతున్నారు. ఆలయ సత్రాన్ని నిర్మిస్తే మేమంతా రాకపోకలు సాగించటానికి ఇబ్బందులు తలెత్తుతాయని దేవుని ఆలయ నిర్మాణం పేరిట మాపై దౌర్జనం చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. గ్రామానికి సంబందించిన పెత్తందారీలు ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాస్తున్నారని ఇదేమిటని అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని దళితులంటే ఎందుకంత అలుసని మాకు దిక్కెవరు అంటూ వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సిసి రోడ్డు మీద ఆలయ సత్రం నిర్మాణ పనులను నిలిపివేయించి దళితులపై దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రోడ్డుకు అడ్డంగా ఆల య సత్రం నిర్మాణం చేస్తున్న దృశ్యం

రోడ్డుపై సత్రాన్ని ఎలా నిర్మిస్తారని ప్రశ్నిస్తున్న దళితులు

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటాల పుస్తకం విడుదుల

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి గత ఆరు సంవత్స రాలుగా సిపిఎస్ రద్దు కోసం పెండింగ్ డిఏల విడుదల కోంస పిఆర్‌సి కోసం తదితర అనేక విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి సమస్యలను అధికారుల దృష్టికి శాసన మండలి వేదికగా ప్రశ్నించినటువంటి విషయాలను ఒక పుస్తక రూపంలో ముద్రించి వాటిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు మహనీయులకు పంపిణీ చేయుట కొరకు ఆదివారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవనంలో ఎస్టీయు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయు నాయకులు మాట్లాడుతూ.. నిత్యము ఉపాధ్యాయులకు అధ్యాపకులకు అందుబాటులోఉండి సమస్యల సేకరణ కోసం వాటిని అధికారుల దృష్టికి, శాసనమండలి వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్టీయు జిల్లా అధ్యక్షులు జి.సూర్యడు, జిల్లా ప్రధాన కార్దయర్శి యన్.రమణారెడ్డ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కె.చంద్రశేఖర్; రాజేశ్వరి, రాష్ట్ర కౌన్సిలర్స్ కృష్ణమోహన్, పని భూషణ్, కిషోర్, బాబ్జి నాయక్, ఏడు కొండలు, రాజశేఖర్, సురేష , రాఘవేంద్ర, కుళ్లాయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని విడుదల చేస్తున్న ఎస్టియు నాయకులు

పంచ వృత్తుల సౌకర్యార్థం అతిథి గృహం ఏర్పాటు అభినందనీయం

- ప్రారంభ కార్యక్రమంలో వైసిపి ప్రజా ప్రతినిధులు

పంచవృత్తుల కళాకారుల అతిథి గృహాన్ని ప్రారంభిస్తున్న వైసిపి ప్రజా ప్రతినిధులు

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

విశ్వబ్రాహ్మణులు, స్వర్ణకారుల సౌకర్యార్థమై వసతి గృహాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయ మని పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు పేర్కొన్నారు. నగరంలోని పాతూరు బంగారు వీధిలో నూతనంగా నిర్మించిన విశ్వబ్రాహ్మణ వసతి గృహాన్ని ఆదివారం ప్రారంభించారు. వైసిపి సీనియర్ నేత రాష్ట్ర ఒలంపిక్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు అనంత చంద్రారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, బిసి సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి.రమేష్‌గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అతిథి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల నుంచి నగరానికి విచ్చేసే స్వర్ణకారులు విశ్వబ్రాహ్మణులు వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం, వారి సౌకర్యం కోసం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో అతిథి గృహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది గురు ప్రసాద్, గౌరవ సలహాదారులు ఎస్.ఆర్. నాగభూషణం, రంగాచారి, రాష్ట్ర స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వేణుమాధవ్, కార్పోరేటర్లు బాబాఫకృద్దిన్, అనిల్‌కుమార్‌రెడ్డి, కమల్‌భూషణ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర, నాయకులు వాల్మీకి హరి, లక్ష్మినారాయణ, సురేంద్ర, జశ్వంత్, విష్ణువర్దన్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించండి

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలంటూ అనంతపురం నగరంలో 45వ డివిజన్ కన్వీనర్, బిసి సెల్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహులు హాజరై ఇంటింటా తిరుగుతూ స్వయంగా పట్టభద్రులను కలిసి రాష్ట్రంలో వైకాపా పాలనలో డిగ్రీ పట్టాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్‌క్యాలెండర్‌లో జాబులు లేని కారణంగా, నిరుద్యోగంతో చదువుకున్న యువత నిరుత్సాహంగా ఉందన్నారు. శాసన మండలి రద్దు చేయాలని, మండల ద్వారా ఉపయోగం లేదని ప్రకటించిన ముఖ్యమంత్రి మళ్లీ శాసనమండలి ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించాలని ఏ విధంగా అడుగుతున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాము, మూర్తి, మురలీ, భాష, ఐటిడిపి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్న దృశ్యం

వైసిపి పతనం ప్రారంభమైంది.. టీడీపీ శ్రేణులు ధైర్యంగా అడుగులు వేయాలి - మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ పతనం ప్రారంభమైందని.. ఇక టీడీపీ శ్రేణులు కొత్త ఉత్సాహంతో అడుగులు వేయాల్సిన సమయం వచ్చిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పోలింగ్ బూత్ నెంబర్ 49 నుంచి 57వపోలింగ్ బూత్‌ల వరకు తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆమె సమావేశమయ్యారు. నగరంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ కీలక నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ప్రజలకు మనం మరింత చేరువ కావడానికి అధినేత చంద్రబాబు కుటుంబ సాధికార సారథులను నియమిస్తున్నట్లు చెప్పారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసే వారికి కుటుంబ సాధికార సారథులుగా ఎంపిక చేయాలని, సునీత సూచించారు.

జగనన్న ఇళ్ల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యం మార్చి 2న విజయవాడలో మహా ధర్నా

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

రాప్తాడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

జగనన్న ఇళ్లను లబ్దిదారులకు స్వాధీన పరచడంలో సీఎం జగన్ ఘోరంగా విఫలమయ్యారని పేదోడి సొంటింటి కల వైసిపి ప్రభుత్వం అడ్డంగా మారింది అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం రాప్తాడు నియోజకవర్గ లో రాప్తాడు లోని నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయ డం జరిగింది. జగనన్న ఇళ్ల లబ్దిదారుల పక్షాన మార్చి 2న విజయవాడలో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం చేపట్టిన మహాధర్నా పోరుబాట గోడపత్రికలను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ.. జగనన్న ఇళ్లను లబ్దిదారులకు ఇవ్వాలని భారత కమ్యునిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమాలు చేపట్టన వైసీపీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్దయర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శిలు శ్రీకాంత్ నాగరాజు, రాప్తాడు మండల కార్యదర్శి రవీంద్ర, నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

రిటైర్డ్ టైం ఈవెంట్స్ ఉచిత శిక్షణను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

-